మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 26.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+4+16/12 Pages: 12+4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 121 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

గురువారం, సూర్యోదయం: 6-12, సూర్యాస్తమయం: 5-48. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి ఉదయం 9-44. నక్షత్రం: పూర్వాభాద్ర ఉదయం 11-26 వరకు. వర్జ్యం: రాత్రి 8-14 నుంచి రాత్రి 9-42 వరకు. రాహుకాలం: పగలు 1-26 నుంచి పగలు 2-53 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-50 వరకు, పునర్ వర్జ్యం: పగలు 2-41 నుంచి పగలు 3-28 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-01 నుంచి మర్నాడు ఉదయం 6-28 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



.... నిపుణ పేజీల్లో ....
- 2011లో తెలంగాణలో ఎస్సీల లింగ నిష్పత్తి?
- సింధూ ప్రజలు పండించిన 2 ప్రధాన పంటలు?
- ప్రాచీన శిలాయుగానికి చెందిన మానవ జాతి?
- చన్హుదారోలో తవ్వకాలు ఎవరు నిర్వహించారు?
- దేశ చరిత్రలో గణిత చిహ్నాలున్న తొలి నాగరికత?





'మ్యాక్స్'వెల్‌డన్

40 బంతుల్లో శతకం

ప్రపంచకప్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ

నెదర్లాండ్స్‌పై 309 పరుగులతో ఆసీస్ విజయం

పరుగుల తేడా పరంగా భారీ గెలుపు › 8



## నర్సాపూర్ అభ్యర్థిగా సునీతకు బీఫాం

మెదక్ ఎంపీ టికెట్ మదన్‌రెడ్డికి

బీఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డికి బుధవారం బీఫామ్ అందజేస్తున్న పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి. మెదక్ ఎంపీ అభ్యర్థిగా మదన్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది.

› 2

## సుడిగాలి పర్యటనతో 'కేసీఆర్ భరోసా'

నేటినుంచి కేసీఆర్ రెండో విడత ప్రచార సభలు

అచ్చంపేట, వనపర్తి, మునుగోడులో సభలు

ఇప్పటికే ఏడు నియోజకవర్గాల్లో పూర్తి

తొలి దశ సీఎం కేసీఆర్ పర్యటన సూపర్‌హిట్

'కేసీఆర్ భరోసా'తో ఇంటింటికీ 16 హామీలు

ప్రజలకు వివరించనున్న బీఆర్ఎస్ సైన్యం

హైదరాబాద్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ): విపక్షాల కుట్రలను తిప్పికొట్టి మ్యానిఫెస్టోలో ఇచ్చిన 16 హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ మరో బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నది. 'కేసీఆర్ భరోసా' పేరుతో పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పదేండ్ల విజయాలు, వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే అమలు చేయబోయే 16 హామీలను అర్థమయ్యేలా వివరిస్తారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బుధవారం తెలిపారు. సీఎం కేసీఆర్ రెండో విడత ప్రజా ఆశీర్వాద సభలు కూడా గురువారం నుంచే ప్రారంభం కానున్నాయి. గురువారం అచ్చంపేట, వనపర్తి, మునుగోడు నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభల్లో ప్రసంగించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 15 నుంచి వచ్చే నెల 9 వరకు 17 రోజులపాటు 41 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద › 2వ పేజీలో

కాంగ్రెస్ నీతి

# రైతుబంధు ఆపండి

## కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేఖ

కాంగ్రెస్‌ను రైతు వ్యతిరేకి అని ఎందుకంటారో మరోసారి ఆ పార్టీ రుజువు చేసుకొన్నది. రైతుబంధు పథకంపై తన అక్కసును వెళ్లగక్కింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఆ పథకాన్ని నిలిపివేయాలని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే స్వయంగా ఈ నెల 23న ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు లేఖ రాశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే కొత్త పథకాలు ప్రారంభించకూడదన్నది ఓ లెక్క. ఇప్పటికే ఉన్న పథకాలను మాత్రం కొనసాగించొచ్చు. ఈ విషయం కనీస రాజకీయ పరిజ్ఞానం ఉన్న ఎవరిని అడిగినా చెప్తారు.

కానీ, కాంగ్రెస్ పార్టీ మాత్రం నీచ రాజకీయాలకు పాల్పడుతున్నది. ఇప్పటికే కొనసాగుతున్న పథకాలు అమలు కాకుండా కుట్రలు చేస్తున్నది. రైతుబంధు ఐదేండ్లుగా, దళితబంధు రెండేండ్లుగా లబ్ధిదారులకు గొప్ప ఫలాలను అందిస్తున్నాయి. కానీ ఇవేవో కొత్త పథకాలు అన్నట్టుగా వీటిని అమలు చేయొద్దంటూ ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ లేఖ రాయటంపై తెలంగాణ రైతాంగం మండిపడుతున్నది.

- కర్షక ద్రోహి కాంగ్రెస్.. ఇది కర్ణాటక రైతు మాట



కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మితే నట్టేట ముంచుతుందని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్న కొడంగల్‌లో బుధవారం కర్ణాటక రైతులు ర్యాలీ చేపట్టారు. ఆ పార్టీ మాటలు నమ్మి తాము మోసపోయామని, ఆ దుస్థితి తెలంగాణ ప్రజలకు రావొద్దని తెలిపారు.

కోడ్ పేరుతో అమలులో ఉన్న పథకాలు ఆపేందుకు కుట్ర

సీఈసీకి లేఖ రాసిన హస్తం పార్టీ నేత మాణిక్‌రావ్ ఠాక్రే

రైతులు, దళితుల పొట్టకొట్టేలా కాంగ్రెస్ నీచ రాజకీయం



హైదరాబాద్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మరోసారి రుజువైంది. రైతులకు పెట్టుబడి గోస తీర్చే రైతుబంధు పథకంపై ఆ పార్టీ విషం కక్కింది. ఈ పథకాన్ని నిలిపేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతులకు రైతుబంధు సాయం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే స్వయంగా ఈ నెల 23న ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో రైతుబంధు పథకం ద్వారా అందించే పెట్టుబడి సాయం పంపిణీని ఆపేయాలని పేర్కొన్నారు. దీంతోపాటు దళితుల జీవితాల్లో పెను మార్పునకు దోహదపడుతున్న దళితబంధుపైనా కాంగ్రెస్ పార్టీ విషం కక్కింది. దళితబంధు › 5వ పేజీలో

బీజేపీ రీతి



## ఎరువుల సబ్సిడీకి కేంద్రం కోత

బడ్జెట్‌లో ఏటా తగ్గుతున్న కేటాయింపు

యాసంగిలో ఎరువుల రాయితీకి 22,303 కోట్లకు క్యాబినెట్ ఆమోదం

కిందటిసారితో పోలిస్తే 57% కోత

భారం తగ్గించుకోడానికే పీఎం ప్రమాణ్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ): రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ సినిమా చూపించిన కేంద్రంలోని బీజేపీ సర్కారు.. ఎరువులపై ఉన్న సబ్సిడీని కూడా ఎత్తేసే కుట్రకు తెగబడుతున్నది. యాసంగి పంట సీజన్‌కు (అక్టోబర్ 1, 2023-మార్చి 31, 2024) నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు సంబంధించిన సబ్సిడీ రేట్లను (ఎన్‌బీఎస్) బుధవారం కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. సబ్సిడీ కింద › 9వ పేజీలో

## తెలంగాణకు కాంగ్రెస్ దోఖా

ఆ పార్టీకి ఓటేస్తే రాష్ట్రాన్ని మళ్లీ ముంచేస్తది

గద్దలపాలు కానీయొద్దు.. దొంగల చేతిలో పెట్టొద్దు

తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ.. బీఆర్ఎస్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్



తెలంగాణభవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పెద్దపల్లి కాంగ్రెస్ నేత సత్యనారాయణరెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ): 'మూడు గంటల కరెంట్ చాలన్న తెలివైన పీసీసీ అధ్యక్షుడున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఉంచుతదా? ముంచుతదా?' అని మంత్రి కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. 11సార్లు మోఖా ఇస్తే బార్ బార్ తెలంగాణకు దోఖా ఇచ్చిన కాంగ్రెస్ మరోసారి అదే చేస్తుందని హెచ్చరించారు. తెలంగాణకు సీఎం కేసీఆరే భరోసా అని స్పష్టం చేశారు. కర్ణాటకలో కరెంట్ ఆఫీసుల ముందు మొసళ్లతో నిరసన వ్యక్తం అవుతున్నా ఇక్కడ మొసలి కన్నీరెందుకని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను ప్రశ్నించారు. దొంగల చేతిలో రాష్ట్రాన్ని పెట్టొద్దని.. దగుల్బాజీ కాంగ్రెస్ వద్దేవద్దని › 2వ పేజీలో

## నవంబర్ 25కల్లా ఓటర్ స్లిప్‌లు

ఓటు వేసేందుకు 12 రకాల గుర్తింపు కార్డులు › 11

ప్రవాస ఓటర్లకు పాస్‌పోర్ట్‌తో అవకాశం: ఎన్నికల సంఘం

## అత్యధిక నిరుద్యోగం భారత్‌లోనే

మనకన్నా పాక్, బంగ్లాదేశ్, భూటాన్ ఎంతో మెరుగు

ప్రపంచ బ్యాంకు నివేదిక › 8


## రూ.38 కోట్లు వైట్‌మనీయే!

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.54 కోట్లు స్వాధీనం › 3

1.76 కోట్ల నగదుకే రశీదుల్లేవ్

బంగారు ఆభరణాలకూ క్లీన్‌చిట్

ఐటీ డీజీ సంజయ్ బహదూర్



## సీఎం బ్రేక్‌ఫాస్ట్ సూపర్‌హిట్

విద్యా విప్లవానికి మరో సంకేతం

నేటి నుంచి మండలానికొక పాఠశాలలో స్కీం అమలు

సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని గురువారం నుంచి మండలానికొక బడిలో అమలు చేసేందుకు పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకొన్నది. ఇందుకు అవసరమయ్యే ఏర్పాట్లు చేయాలని ఎంఈవోలను పాఠశాల విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లో బుధవారం బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుపై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ సమీక్ష నిర్వహించారు. గురువారం నుంచి మండలానికొక బడిలో ఈ పథకాన్ని విస్తరించాలని ఆదేశించారు. ఆ తర్వాత సోమవారం మరికొన్ని స్కూళ్లు, ఆపై వచ్చే మూడు సోమవారాలు పూర్తయ్యే నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బడుల్లో అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

119 పాఠశాలల్లో కేసీఆర్ టిఫిన్ విజయవంతం

మరో మూడు వారాల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బడుల్లో అల్పాహారం పంపిణీ

రూ.100 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

బ్రేక్‌ఫాస్ట్‌తో గణనీయంగా పెరిగిన హాజరు



హైదరాబాద్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకం విజయవంతమై సత్ఫలితాలిస్తున్నది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఈ పథకాన్ని ప్రారంభించిన బడుల్లో విద్యార్థుల హాజరుశాతం పెరిగింది. డుమ్మాలు, డ్రాపౌట్లు గణనీయంగా తగ్గాయి. స్కీం అమలైన గత 20 రోజుల వ్యవధిలోనే బడులకు విద్యార్థుల హాజరు భారీగా పెరగడం విశేషం. గురువారం నుంచి మండలానికొక బడి చొప్పున ఈ పథకాన్ని › 2వ పేజీలో

## బరాజ్‌పై భయం వద్దు

ప్రాజెక్టుల నిర్మాణంలో సాంకేతిక సమస్యలు కామన్

లక్ష్మీ బరాజ్ పిల్లర్ కుంగుబాటు స్వల్పమే

ఇలాంటి సమస్యలు గతంలోనూ తలెత్తాయి

త్వరలో కేంద్రానికి ప్రాథమిక నివేదిక అందజేత

పూర్తి అధ్యయనం తర్వాతే పునరుద్ధరణ చర్యలు

రాష్ట్ర ఇరిగేషన్ అధికారులతో సమావేశంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారుల వెల్లడి



లక్ష్మీ బరాజ్ పరిస్థితిపై మీడియాలో వస్తున్న కథనాలకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు పొంతనే లేదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్‌జైన్ నేతృత్వంలోని అధికార బృందం విస్మయాన్ని వ్యక్తంచేసింది. లక్ష్మీ బరాజ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బృందం.. ప్రాజెక్టుల నిర్మాణాల్లో చిన్న సాంకేతిక సమస్యలు సహజమేనని పేర్కొంటూ, గతంలో పలు ప్రాజెక్టుల్లో తలెత్తిన సమస్యలను ఉదహరించింది. › 3